# ప్రత్యక్ష సాక్షి
తెలుగు దినపత్రిక

RNI No.APTEL/2011/38267

సంపుటి : 16 సంచిక : 031 శుక్రవారం 07-08-2026

ఎడిటర్ : కందుకూరి పరమేశ్వర్‌రావు, M.A. పేజీలు : 4 వెల : రూ2/-



**విలేకరులు కావలెను**

ప్రత్యక్ష సాక్షి దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ ప్రాంతంలోని అన్ని జిల్లాలు మరియు నియోజకవర్గాల నుంచి పనిచేయుటకు విలేకరులు కావలెను. ప్రశ్నించే తత్వంతో పాటు నిజాన్ని నిర్భయంగా రాయగలిగే సత్తా ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించండి : సెల్ : 99892 88546


## తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బోనాలు..

### సుల్తానాబాద్ ఆల్ఫోర్స్‌లో ఘనంగా బోనాల వేడుకలు..

### అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి






ప్రత్యక్ష సాక్షి , సుల్తానాబాద్

సంస్కృతిసాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగకు తెలంగాణలో ప్రత్యేక స్థానం ఉందని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి అన్నారు. గురువారం సుల్తానాబాద్ పట్టణంలోని ఆల్ఫోర్స్ పాఠశాలలో బోనాల పండుగను విద్యార్థులచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల ఆరాధ్య దైవంగా భావించే బోనాల పండుగను ఆషాడమాసంలో అమ్మవారికి భక్తిశ్రద్ధలతో బోనం సమర్పించి కుటుంబం సుఖ సంతోషాలు, ఆరోగ్యంతో పాటు ఐశ్వర్యం కలగాలని ప్రార్థిస్తారని తెలిపారు. గతంలో హైదరాబాదుకు పరిమితం అయిన బోనాల పండుగకు రాష్ట్రవ్యాప్తంగా మంచి గుర్తింపు రావడంతో ప్రభుత్వం రాష్ట్ర పండుగగా గుర్తించిందన్నారు.

మహిళలుసాంప్రదాయవస్త్రధారణతో, అలంకరించిన బోనాలను తలపై మోసుకుంటూ ఊరేగింపుగా ఆలయాలకు తీసుకెళ్తారని, పోతరాజు నృత్యాలు, డప్పు వాయిద్యాలు, జానపద నృత్యాలు, బోనాల ఉత్సవాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయనీ అన్నారు. రాష్ట్ర ప్రజలందరినీ ఒకే వేదికపై తీసుకువచ్చే ఈ పండుగ తెలంగాణ ప్రత్యేకతను ప్రపంచానికి చాటి చెప్తుందన్నారు.

మన సంస్కృతి సాంప్రదాయాల పట్ల విద్యార్థులకు తెలిపేందుకే పాఠశాలలో ప్రతిఏటా బోనాలను నిర్వహించి విద్యార్థులను చైతన్య చైతన్య పరుస్తున్నామన్నారు. పోతరాజు, అమ్మవారి వేషధారణలో విద్యార్థిని విద్యార్థులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు, అధ్యాపక బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమానికి దిక్సూచి జయశంకర్ సర్..

### తెలంగాణ కోసం తెగించి కొట్లాడిన నాయకుడు పెద్ది సుదర్శన్ రెడ్డి..

### కూడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి



సాయి.... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

తెలంగాణ సిద్ధాంత కర్త, ఉద్యమ దిక్సూచి ఆచార్య జయశంకర్ సర్ జయంతి వేడుకను భారత రాష్ట్ర సమితి పార్టీ బాలసముద్రం నందు విద్యార్థి ఉద్యమ నాయకుడు బైరపాక ప్రశాంత్ ఆధ్వర్యంలో గురువారం రోజున నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్ హాజరై జయశంకర్ సర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ...తెలంగాణ ఉద్యమానికి జయశంకర్ సర్ దిక్సూచిగా నిలిచారని అన్నా రు. ఉద్యమానికి దిశానిర్దేశం చేశారని గుర్తు చేశారు. ఉద్యమ నాయకులు కేసీఆర్ వెంట నడిచి మార్గ నిర్దేశం చేశారని తెలిపారు. తెలంగాణ కోసం జీవితాన్ని దారపోసిన మహనీ యుడు జయశంకర్ సర్ అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం కేసీఆర్ సర్ జయశంకర్ సర్ జయంతిని,వర్ధంతిని అధికారి కంగా నిర్వహించారని, యూని వర్సిటీకి జయశంకర్ సర్ పేరు పెట్టారని గుర్తు చేశారు.

ఉద్య మం, తెలంగాణ ఉన్నన్నాళ్లు జయశంకర్ సర్ చిరస్మరణీయమనిన్నారు. స్వరాష్ట్ర ఉద్యమ పోరాట యోధుడు పెద్ది..మాజీ శాసనసభ్యులు, స్వర్గీయ పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రథమ జయంతి కార్యక్రమాన్ని గురువారం రోజున భారత రాష్ట్ర సమితి పార్టీ బాల సముద్రం నందు విద్యార్థి ఉద్యమ నాయకుడు బైరపాక ప్రశాంత్ ఆధ్వర్యంలో గురు వారం రోజున నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ నాయకులు తాళ్లపెల్లి జనార్ధన్ గౌడ్, ఉడతల సారంగపాణి పులి రజినీకాంత్ హాజరయ్యా రు. మొదట పెద్ది సుదర్శన్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం వారు మాట్లాడు తూ..ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ పోరాట యోధుడు పెద్ది సుదర్శన్ రెడ్డి అని అన్నారు. ఓరుగల్లు కేంద్రంగా ప్రత్యేక తెలంగాణ ఉద్యమాన్ని నడిపిన నాయ కుడని గుర్తు చేశారు.

కేసీఆర్ నాయకత్వాన్ని బలపరిచి, సబ్బండ వర్గాలను ఏకం చేసి ఉద్యమించిన పోరాట నాయ కుడు పెద్ది సుదర్శన్ రెడ్డి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి,మాజీ కార్పొరేట ర్లు జోరిక రమేష్,చెన్నం మధు, మేకల బాబురావు, నాయకులు పోలపెల్లి రామ్మూర్తి, సల్వాజి రవీందర్ రావు,ఎస్కే మహ మూద్, గంద్రకోట రాకేస్ యాదవ్, గొర్రె విజయ్, విజయ్ రెడ్డి, సదాంత్, సురాసి మహేష్, సౌరం రఘు, తాళ్లపెల్లి రమేష్, చందు, పుల్లయ్య, ప్రసాద్, పబ్బోజు శ్రీకాంత చారి, బరిగెల వినయ్,మూటిక రాజు యాదవ్ తక్కళ్లపల్లి వినీల్ రావులు పాల్గొన్నారు.

## చేతగాని దద్దమ్మలు.. బిఆర్ఎస్ నేతలు : ఎమ్మెల్యే కడియం





సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

కొంతమంది సిగ్గులేని దద్దమ్మలు.. కాంగ్రెస్ ప్రభుత్వం వల్లే కరువు వచ్చింది అనే చౌకబారు విమర్శలు చేస్తున్నారని, మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆరోపించారు. స్టేషన్ ఘనపూర్ మండలం నమిలి గొండ కస్తూరిభా గాంధీ పాఠశా లలో నూతనంగా ఏర్పాటు చేసిన 2 లక్షల 50వేలతో ఆర్.ఓ వాటర్ ప్లాంట్ మరియు లక్షా 50వేలతో హైమాస్ లైట్ల ను ప్రారంభించారు. అలాగే 40లక్షలతో నిర్మిస్తున్న అదన పు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి కాసేపు ఉపాధ్యాయు నిగా మారి విద్యార్థులకు పాఠాలు చెప్పారు. అనంతరం పాఠశాలకు నేను ఇచ్చిన హామీలను నెరవేర్చనానని, ఉత్తమ ఫలితాలు సాధించి ఉపాధ్యాయులు, విద్యార్థులు మీ బాధ్యతలను నెరవేర్చాలని సూచించారు. అలాగే నమిలి గొండ గ్రామంలో 23లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణానికి మరియు కోటి రూపాయలతో నిర్మించనున్న కూడా రోడ్డు నిర్మాణానికి శంకు స్థాపన చేసి గ్రామంలో నూత నంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులతో కలిసి ప్రారంభించారు. అనంతరం స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో స్టేషన్ ఘనపూర్ మండలనికి సంబందించిన 38మంది కల్యాణ లక్ష్మి- షాదీ ముబారక్ లబ్ధిదారులకు 38లక్షల 04వేల 408 రూపాయల విలువగల చెక్కులను పంపిణి చేశారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అప్పుల ఊబిలో ఉన్నప్పటికీ రైతు, మహిళా, పేద వర్గాల సంక్షేమానికి పెద్ద పీట వేస్తుం దని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకా లు కొంతమంది కళ్ళకు కనిపిం చడం లేదని అన్నారు. రాష్ట్రం లో 22వేల 500కోట్లతో 4లక్షల 50వేల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 13వేల 500కోట్లతో ఒక్కొక్కరికి 6కిలోల చొప్పున ఉచిత సన్న బియ్యం పంపిణి, గృహ అవసరాలకు 200యూనిట్ల ఉచిత విద్యుత్, కొత్త రేషన్ కార్డులు వంటి అనేక పథకాలు పేద వర్గాల ప్రజలకు ఉపయోగ పడుతున్నాయని తెలిపారు. ఈ ఆగస్టు 15నుండి రాష్ట్రంలో కొత్త వితంతు పెన్షన్లు మంజూరు కాబోతున్నా యని వెల్లడించారు. స్టేషన్ ఘనపూర్ నియోజక వర్గంలో 1500కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని నియోజక వర్గంలోని ఏ గ్రామానికి వెళ్లిన ఇందిరమ్మ ఇండ్లు, సిసి రోడ్లు, గ్రామ పంచాయితీ భవనాలు, వివో భవనాలు, అంగన్వాడీ భవనా లు, కమ్యూనిటీ భవనాలు, మహిళా భవనాల నిర్మాణాలు జరుగుతున్నాయని తెలిపారు.

ఒక్క నమిలిగొండ గ్రామంలోనే కోటి 50లక్షల సిసి రోడ్లు, గ్రామ పంచాయతీ భవనం, 30ఇందిరమ్మ ఇండ్లు, వివో భవనం, కమ్యూనిటీ హాల్లు మంజూరు చేసుకున్నా మని తెలిపారు. గత 15ఏళ్ళు ఎమ్మెల్యే గా ఉన్న వ్యక్తి ఎం పని చేశాడో.... ఇప్పు డు నేను ఎలాంటి అభివృద్ధి పనులు చేస్తున్నానో ప్రజలు గమనించాలని కోరారు.

రాబోయే రోజుల్లో నమిలిగొండ గ్రామాన్ని ప్రత్యేక దృష్టితో అన్ని రకాలుగా అభివృద్ధి చేసే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల నేపథ్యం లో రైతులు తీవ్ర సాగు నీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రని అన్నారు. నిన్ననే రాష్ట్ర భారీ నీటిపారు దల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని కలిసి స్టేషన్ ఘనపూర్ నియోజక వర్గంలో దేవాదుల రిజర్వాయర్ల ద్వారా ఆరుతడి పంటలకు సాగు నీరు అందిం చాలని కోరడం జరిగిందని మంత్రి వెంటనే స్పందించి అధికారులకు ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. ఇప్పటికే ధర్మసాగర్ రిజర్వాయర్ ద్వారా సాగు నీరు విడుదల చేశామని, వారం రోజులలో ఘనపూర్, అశ్వరావుపల్లి, గండి రామారం రిజర్వాయర్ల ద్వారా కూడా సాగు నీరు విడుదల చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు వెల్లడించారు. రైతులు పరిస్థితిని అర్థం చేసుకొని సహకరించాలని, వర్షాభావ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని పంటలు సాగు చేసుకోవాలని సూచించారు. ఎల్ నీనో ప్రభావంతో ఏర్పడిన కరువుకు కాంగ్రెస్ ప్రభుత్వమే కారణం అని కొంతమంది సిగ్గు లేని సన్నాసులు మాట్లాడుతు న్నారని తీవ్రం స్థాయిలో విమర్శించారు.

## కళాకారులకు ఎల్లవేళలా అండగా ఉంటా..

### ప్రభుత్వ మాజీ చీఫ్ విప్,మాజీ ఎమ్మెల్యే దాస్యం





సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

తెలంగాణ సంస్కృతి, సంప్రదా యాలకు ప్రతిరూపమైన నాటక కళను సజీవంగా ఉంచుతూ, తమ అద్భుత ప్రదర్శనలతో సమాజాన్ని చైతన్యపరుస్తున్న రంగస్థల కళాకారులకు ఎల్ల వేళలా అండగా ఉంటానని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తిరుపతిలో జరగనున్న జాతీయ స్థాయి నాటక పోటీలకు ఎంపికైన కళాకారులను దాస్యం వినయ్ భాస్కర్ గురువారం రోజున పబ్లిక్ గార్డెన్ లోని పద్మశ్రీ నేరెళ్ల వేణు మాధవ్ కళా వేదిక వద్ద కలిసి అభినందించారు. ఈ సందర్భంగా కళాకారులకు హృదయపూర్వక అభినంద నలు తెలిపారు. సాంకేతిక విప్లవం, డిజిటల్ వినోదం ఎంత పెరిగినప్పటికీ, నాటక రంగానికి ఉన్న ప్రాముఖ్యత తగ్గలేదని అన్నారు. కళాకా రులు మన చరిత్ర, సంప్రదా యాలు, పురాణాలు, సామాజిక రుగ్మతలపై నాటకాలను ఆయుధాలుగా మలిచి ప్రజల్లో మార్పు తెస్తున్నారని కొనియా డారు. పౌరాణిక, చారిత్రక, సాంఘిక నాటకాల ద్వారా తెలంగాణ యాస, భాషల గొప్పదనాన్ని ప్రపంచానికి చాటుతున్నారని ప్రశంసిం చారు. ఎన్నో ఆర్థిక సవాళ్లు ఎదురైనా, కేవలం కళపై ఉన్న మక్కువతో నాటక రంగాన్ని కొనసాగుతు న్న కళాకారుల గురించి ఎంత పొగిడినా, ఎంత సాయం చేసినా తక్కువే అవు తుందని అన్నారు.

సమ్మక్క సారలమ్మ నాటిక...

తెలంగాణ మట్టి సంస్కృతిని, నాటక వైభవాన్ని భవిష్యత్తు తరాలకు అందిస్తున్న ప్రతి ఒక్క కళాకారునికి రుణపడి ఉంటామని,తెలంగాణ నాటక రంగం మరిన్ని ఉన్నత శిఖరాల ను అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తిరుపతిలో జరగనున్న జాతీ య స్థాయి నాటక పోటీలకు ఎంపికైన కాకతీయ నాటక కళా పరిషత్ వారిని అభినందించి ఆర్థిక సాయం అందించారు. ఈ నెల 10 వ తేదీన తిరుపతిలో జరిగే నాటక పోటీల్లో సమ్మక్క సారలమ్మ,మహా రాణి రుద్రమ దేవి నాటికలను ప్రదర్శించ నున్న కళాకారులను ప్రత్యేకం గా ప్రశంసించారు. కార్యక్రమం లో సంజీవ రెడ్డి,ఆకుల సదా నందం,నాటక కళాకారులు, మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్,విద్యార్థి నాయకుడు బైరపాక ప్రశాంత్, తక్కెళ్ళ పల్లి వినీల్ రావు తదితరులు ఉన్నారు

## బి ఆర్ ఎస్ మాజీ సర్పంచ్‌కి మండల కాంగ్రెస్ నాయకుల పరామర్శ..



బుర్ర రవి ప్రత్యక్ష సాక్షి పెగడపల్లి మండలం

జగిత్యాల జిల్లాపెగడపల్లి మండల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, రాం భద్రుని పల్లి గ్రామ మాజీ సర్పంచ్ కోరుకంటి రాజేశ్వర్ అనారోగ్యం కి గురి కాగా మండల కాంగ్రెస్ నాయకులు ఆయనను వారి స్వగృహం లో పరామర్శించారు. అనారోగ్యానికి గల కారణాలను అడిగి తెలుసుకుని మెరుగైన చికిత్స తీసుకోవాలని సూచించారు. పరామర్శించిన వారిలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కడారీ తిరుపతి, మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చెట్ల కిషన్,చాట్ల విజయ్ భాస్కర్,అంజి నాయక్ తవుటు లావణ్య గంగాధర్, శ్రీకాంత్ రెడ్డి, వెంగళాయిపేట ఉప సర్పంచ్ కుంచె రాజేందర్,నంచర్ల మాజీ సర్పంచ్ కొత్త శ్రీనివాస్,నాయకులు తోట విష్ణు ఉన్నారు.


## కంచ సమత కళాకారుల అవార్డుకు ఎంపిక

### 25 వేల నగదు బహుమతి.. సమతకు పలువురి అభినందనలు

ప్రత్యక్ష సాక్షి రంగసాయిపేట

తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఏటా ఆగస్ట్ 7న జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా అందజేసే ప్రతిష్టాత్మక “కొండా లక్ష్మణ్ బాపూజీ చేనేత అవార్డు’కు వరంగల్ నగర ఉరుసు కురుమవాడ ప్రాంతానికి చెందిన కంచ సమత చేనేత కళాకారుల అవార్డుకు ఎంపిక కావడం పట్ల జాతీయ అవార్డు గ్రహీత మండల నరసింహ రాములు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నరసింహ రాములు మాట్లాడుతూ వరంగల్ నగరంలోని ఉరుసు కురుమవాడ ప్రాంతానికి చెందిన కంచ సమత తండ్రి నర్సింగ్ రావు దగ్గర చిన్ననాటి నుండి ఈ నేర్చుకొని ఈ అవార్డుకు ఎంపిక కావడం కురుమ కులానికే గర్వకారణమని అన్నారు. సమతకు వరంగల్ కురుమ పెళ్లి పందిరి కన్వీనర్ ముదిగిరి ఓదేల్ అన్న రాజు నరిగే శ్రీను దయ్యాల వీరేశం పలువురు సమతకు అభినందనలు తెలిపారు





# చింత కింది రవి మృతికి ఆర్థిక సహాయం చేసిన ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్..



పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి

మందమర్రి ఫోటో వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ శాశ్వత సభ్యుడు కీ.శే. చింతకింది రవి అనారోగ్య కారణంగా పరమ పదించరని వారి కుటుంబానికి అండగా నిలవలనే ఉద్దేశంతో ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ మంచిర్యాల జిల్లా వ్యవస్థాపక అధ్యక్షులు వడ్లకొండ కనకయ్య గౌడ్ తెలిపారు. సభ్యులందరి సహకారంతో అక్షరాల రూ.58,000/- యాభై ఎనిమిది వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని 11వ రోజు (పెద్దకర్మ) కార్యక్రమంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశామని ఈ ఆర్థిక సహాయానికి సహకరించిన ప్రతి సభ్యునికి అసోసియేషన్ తరఫున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి ఆడెపు అశోక్ కుమార్, జిల్లా కోశాధికారి ముక్కెర శ్రీనివాస్,రాష్ట్ర కార్యదర్శి శ్రీపతి రవి,మంచిర్యాల పట్టణ అధ్యక్షులు రాజబాబు, మందమర్రి కుటుంబ భరోసా ఇంచార్జ్ పట్టి సతీష్ బాబు, గౌరవ సలహాదారులు నక్క తిరుపతి,జాడి ముకుందం, ఉపాధ్యక్షులు లక్కిరెడ్డి అనిదర్ రెడ్డి, నక్క పవన్ ఆర్.సుజిత్,ప్రచార కార్యదర్శి కందుకూరి శ్రీకాంత్, కార్యనిర్వహణ కార్యదర్శులు జూపాక సది, విక్టరీ అశోక్, అలాగే హైమాక్స్ ప్రసాద్, కెమెరా గణేష్, బసం అంజి, కమెరా మహేందర్,కుడిపూడి రాము, దాసరి శ్రీకాంత్, గడ్డం మనోజ్, పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి దాన పెల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో మార్పు కోసం సిపిఐ పోరాటం..

## సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు




సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

దేశంలో మార్పు కోసం సిపిఐ పోరాటం ప్రారంభించిందని సిపిఐ రాష్ట్ర సహాయ కార్య దర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. గురువారం సిపిఐ జాతీయ సమితి పిలుపు మేరకు హనుమకొండ జిల్లాలో పాదయాత్ర ప్రారంభం అయిం ది. జిల్లాలోని కాజీపేట పట్టణం లో ఈ పాదయాత్రను సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు.ఈ పాదయాత్ర కాజీపేటలోని వాటర్ ట్యాంక్ నుండి ప్రారంభమై కాజీపేట మార్కెట్, మడికొండ నుండి ధర్మ సాగర్ మండలం రాంపూ ర్, పెద్ద పెండ్యాల,ధర్మ సాగర్, సాయి పేట, ముప్పారం, పీచర, వేలేరు వరకు కొనసా గింది.ఈ సందర్భంగా రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస రావు మాట్లాడుతూ దేశంలో ప్రజాకంటక పాలన కొనసాగి స్తున్న బిజెపి పాలనకు వ్యతి రేకంగా దేశ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని అన్నారు. గతంలో సంవత్సర కాలం పాటు కొనసాగిన రైతు ఉద్యమంతో పాటు ఇటీవల దేశ రాజధాని డిల్లీలో పెద్ద ఎత్తున జరిగిన విద్యార్థి, యువజనుల ఆందోళననే ఇందుకు నిదర్శనం అని అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సమాఖ్య స్ఫూర్తిని క్రమబద్ధంగా దెబ్బతీసిందని, ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసిందని, సాధారణ పౌరులను తీవ్ర ఇబ్బందుల్లోకి నెట్టిందని అన్నారు.

ఆగస్టు 6 నుండి ప్రారంభమైన ఈ దేశవ్యాప్త పాదయాత్రలు వివిధ జిల్లాలు, గ్రామీణ ప్రాంతాలు, పట్టణాల గుండా సాగుతూ అట్టడుగు వర్గాల ప్రజలతో ప్రత్యక్షంగా మమేకం కానుం దని తెలిపారు. రైతాంగాన్ని పూర్తిగా విస్మరించారని, స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం కనీస మద్దతు ధరకు చట్టబద్ధ మైన హామీ ఇవ్వడంలో విఫల మయ్యారని, రైతు సంక్షేమాన్ని దెబ్బతీశారని అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ పునర్వ్య వస్థీకరణ చట్టం కింద తెలంగాణకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో బీజేపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు.

ఇందులో ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న బయ్యారం ఉక్కు కర్మాగారం, ములుగు గిరిజన విశ్వవిద్యా లయం వంటివి ఉన్నాయని అన్నారు. సింగరేణి కాలరీస్ కంపెనీలిమిటెడ్ తో సహా కీలకమైన జాతీయ, రాష్ట్ర సంపదను ప్రైవేటీకరించడా నికి,సహజ వనరులను కార్పొరేట్ మిత్రులకు కట్టబెట్ట డానికి కుట్రలు జరుగుతున్నా యన్నారు. మోదీ పాలనలో పెరుగుతున్న నియంతృత్వ ధోరణులలో భాగంగా రాజకీయ వ్యతిరేకులను అణచివేయ డానికి కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వి నియోగం చేయడం, ప్రజాస్వామ్య వ్యవస్థలను క్రమంగా నిర్వీర్యం చేయడం జరుగుతున్నాయి. వీటికి వ్యతిరేకంగా జరుగుతు న్న సిపిఐ పోరు యాత్రలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్ర మంలో సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, మండ సదాలక్ష్మి, సిరబోయిన కరుణాకర్, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, జిల్లా నాయకులు మునిగాల బిక్ష పతి, ఎన్. అశోక్ స్టాలిన్, బత్తిన సదానందం, ఉట్కూరి రాములు, వేల్పుల సారంగ పాణి, కొట్టెపాక రవి, మాలోతు శంకర్, ఏశబోయిన శ్రీనివాస్, కొట్టె వెంకటేశ్, శనిగరపు రాజ్ కుమార్, రాసమల్ల దీనా,గుంటి రాజేందర్, ప్రజానాట్యమండలి నాయకులు రొంటాల శ్యామ్, డిహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు నిమ్మల మనోహర్, మాలోతు మంగ,మమత, కుడి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయకుండా విద్యార్థుల భవిష్యత్తుతో కాంగ్రెస్ చెలగాటం : బిజెపి రాష్ట్ర మహిళా నాయకురాలు రావు పద్మ రెడ్డి

సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్




రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయకుండా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతోందని బీజేపీ రాష్ట్ర నాయకులు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంటె స్టెడ్ కాండిడేట్ రావు పద్మ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. భారతీయ జనతా యువ మోర్చా హనుమ కొండ జిల్లా అధ్యక్షులు తీగల భరత్ గౌడ్ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా పరిధిలోని పలు ఇంజ నీరింగ్,డిగ్రీ కాలేజీలలో నిర్వ హించిన "ఫీజు బకాయి -- బీజేపీ లడాయి" నిరసన కార్యక్రమంలో రావు పద్మ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.ఈ సందర్భంగా రావు పద్మ రెడ్డి మాట్లాడు తూ,"కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం ఈరోజు తెలంగాణ యువతకు శాపంగా మారింది. ఫీజు బకాయిలు చెల్లించకపోవడం తో కళాశాల యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వక, ఉద్యోగ ఇంటర్వ్యూలకు వెళ్లలేక విద్యార్థులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు స్కాలర్ షిప్‌లు రాక, డిగ్రీ, ఇంజినీరింగ్ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ అందక ఉన్నత విద్య ప్రశ్నార్థకంగా మారింది. మరో వైపు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి మాట దాటవేసారు" అని విమర్శించారు.తన హక్కుల కోసం, న్యాయమైన డిమాండ్ల కోసం ప్రశ్నించిన నిరుద్యోగులను, విద్యార్థులను రేవంత్ రెడ్డి ప్రభుత్వం క్రిమినల్స్‌గా ముద్ర వేయడం అత్యంత దారుణ మని ఆమె మండి పడ్డారు.తెలంగాణ విద్యార్థులు, నిరుద్యోగుల హక్కుల పరిరక్షణ కోసం బీజేపీ మరియు బిజెవై ఎమ్ ఎల్లప్పుడూ ముందుండి పోరాడుతుందని స్పష్టం చేశారు ప్రతి అర్హులైన విద్యార్థికి ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు వెంటనే విడుదల చేసేలా ప్రభుత్వంపై నిరంతర ఒత్తిడి తీసుకువస్తామని, విద్యార్థుల విద్యా భవిష్యత్తు భద్రత కోసం రాజీలేని పోరాటం కొనసాగిస్తా మని ఆమె హెచ్చరించారు. ఈ పోరాటంలో విద్యార్థులు, యువత పెద్ద ఎత్తున భాగస్వా ములు కావాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు శ్రీరాం రెడ్డి, బండి భాస్కర్, రాము గౌడ్, బిజెవైఎమ్ జిల్లా నాయకులు, విద్యాసంస్థల ప్రతినిధులు, విద్యార్థి నాయకులు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# దహన సంస్కారాలకి చేయూత..



యాదవరావు ప్రత్యక్ష సాక్షి పోతంగల్

నిజామాబాద్ జిల్లా బోధన్ మండలం పెంట కుర్దు గ్రామం లో వారం క్రితం పెంటకుర్దు గ్రామానికి చెందిన సుజాత కూతురు నిత్య అనే అమ్మాయి అనారోగ్యంతో చనిపోవడం జరిగింది. లింగాపూర్ గ్రామానికి వారి తమ్ముడు సందీప్ ఈ దహన సంస్కారాల కొరకు డబ్బులు లేని వారి పరిస్థితి తెలుసుకుని వారిది ఇల్లు కూడా లేని బీద కుటుంబం అని ఈ విషయం డాక్టర్ సీతలే రమేష్ కు సంప్రదించగానే సమాజసేవకులు రమేష్ అన్న తొందరగా స్పందించి తన వాట్సాప్ స్టేటస్ ద్వారా 16000 రూపాయలు డబ్బులు మరియు 50 ఎస్త్ర లా బియ్యం జమచేసి వారి అక్క సుజాత గారికి లింగాపూర్ గ్రామానికి వెళ్ళి ఇవ్వడం జరిగింది. ఈకార్యక్రమంలో లయన్స్ జోన్ చైర్మన్ సితలె రమేష్ ,లయన్ అధ్యక్షులు మేత్రి కిరణ్, నీరడి సందీప్,గంగాధర్, దీ.కిరణ్ మరియు గ్రామ యువకులు ప్రజలు పాల్గొన్నారు.

# తెలంగాణ సాధనలో కీలక పాత్ర పోషించిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్..



డి ఆర్ స్వామి ప్రత్యక్ష సాక్షి రామకృష్ణాపూర్

క్యాతనపల్లి మున్సిపాలిటీ కార్యాలయములో గురువారం తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్" జయంతి సందర్భంగా అయన చిత్ర పటానికి పూలమాల వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా చైర్ పర్సన్ సంధ్యారాణి మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ మాట్లాడుతూ, ప్రొఫెసర్ జయశంకర్ సార్ తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన మహనీయులు అని, ఆయన ఆశయాలు, సిద్ధాంతాలు మనకు ఎల్లప్పుడూ మార్గదర్శకంగా నిలుస్తాయని తెలిపారు.జయశంకర్ సార్ సేవలు, త్యాగాలు తెలంగాణ ప్రజలకు చిరస్మరణీయమని, ఆయన చూపిన మార్గంలో ప్రజా సేవలో నిబద్ధతతో ముందుకు సాగాలని సూచించారు.ఈ కార్యక్రమములో చైర్ పర్సన్ గొడిసెల సంధ్యారాణి, కమిషనర్ ఎన్ మురళీకృష్ణ, కౌన్సిల్ సభ్యులు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ జయంతి..

పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి



మందమర్రి సింగరేణి కాలరీస్ (ఎయిడెడ్) ఉన్నత పాఠశాల,కళ్యాణిఖని తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.

తెలంగాణ రాష్ట్ర సాధనలో పోషించిన విశిష్ట పాత్ర, విద్యారంగానికి అందించిన సేవలు, తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం కోసం చేసిన నిరంతర పోరాటాన్ని స్మరించుకున్నారు. ప్రధానోపాధ్యాయులు జి. పురుషోత్తం మాట్లాడుతూ, ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను ప్రతి విద్యార్థి ఆదర్శంగా తీసుకొని క్రమశిక్షణ, నిజాయితీ, సేవాభావంతో ముందుకు సాగాలని ఆయన సూచించారు.తెలంగాణ చరిత్ర, సంస్కృతి, భాష పట్ల గౌరవాన్ని పెంపొందించుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జయశంకర్ సార్ జయంతి వేడుకలు..



(ప్రత్యక్ష సాక్షి, జగిత్యాల టౌన్)

ప్రొఫెసర్ జయశంకర్ గారి 92వ పుట్టినరోజు తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్ గారి పూలదండలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.. జయశంకర్ గారి ఆశయాలను కొనసాగిస్తూ ది అఖిల భారత విశ్వకర్మ మహాసభ ఉమ్మడి కరీంనగర్ జిల్లా జిల్లా అధ్యక్షులు బొందుకూరి శ్రీనివాసచారి మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణ కుల కులవృత్తులు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని 50 సంవత్సరాలకు పింఛను కూడా కుల వృత్తుల వారికి 5000 రూపాయలు కోరారు చేసుకునే వారికి వృత్తులు సందర్భంలో జీవన ఉపాధి కొరకు చేయాలని విశ్వబ్రాహ్మణ కుల సంఘాలు నాయకులు ఇల్లందుల పురుషోత్తం సింహరాజు సూర్యనారాయణ మండలోజు ఉదయభాస్కర్ సామాజిక సమరసత కరీంనగర్ జిల్లా విభాగం చెట్ల గంగాధర్ గారు తొగిటి గంగాధరి అనిల్ సత్యనారాయణ శ్రీనివాస్ సునీల్ తగిటి రాజమౌళి నరసింహ చారి శ్రీకాంత్ రాజేష్ పలువురు నాయకులు పాల్గొన్నారు

# ఘనంగా లైన్స్ క్లబ్ అధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం

పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి



మందమర్రి స్వచ్ఛమైన వాతావరణం కావాలి అంటే ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలని మంచిర్యాల జిల్లా పట్టణ లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320 జి ఆధ్వర్యంలో డిస్టిక్ గవర్నర్ ఆదేశానుసారం ప్రకారం 16 వ వార్డులో 100 మొక్కలను నాటడం జరిగిందని మొక్కలు నాటి సంరక్షించి, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని లయన్ డైరెక్టర్ మున్సిపల్ కమిషనర్ తుంగ పిండి రాజలింగు, లయన్ పట్టణ అధ్యక్షులు పెండ్యాల గౌతం చారి, లయన్ డిస్ట్రిక్ట్ చైర్మన్ సోతుకు సుదర్శన్ రావు, పోలు శ్రీను, తెలిపారు. ఈ ఏడాది వర్ష ప్రభావం తక్కువగా ఉన్న సందర్భంగా ప్రతి ఒక్కరు ఒక మొక్కని నాటాలని ఆరోగ్యానికి ఉపయోగపడే మొక్కలు పెంచడం ద్వారా ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని లయన్ క్లబ్ ఆధ్వర్యంలో మరెన్నో చక్కటి ప్రోగ్రాములు చేస్తున్నామని ఈ కార్యక్రమానికి సహకరించిన మున్సిపల్ కమిషనర్ రాయలింగు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లయన్ సెక్రటరీ ఎండి జాకీర్ హుస్సేన్,లయన్ ట్రెజరర్ బుర్ర ఆంజనేయులు, లయన్ ఫస్టు వైస్ ప్రెసిడెంట్ తౌటం శ్రీను,లయన్ డైరెక్టర్ కొక్కుల మధు,లయన్ తాటికొండ లూథర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ గోపికృష్ణ, నర్వెట్ల శీను మున్సిపాల్ సిబ్బంది తదితరులు, పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకులను విమర్శిస్తే ఊరుకునేది లేదు

## బిఆర్ఎస్వి జిల్లా మాజీ అధ్యక్షులు శ్రావణ్



డి ఆర్ స్వామి ప్రత్యక్ష సాక్షి రామకృష్ణాపూర్

బిఆర్ఎస్వీ జిల్లా మాజీ అధ్యక్షులు బడికెల శ్రవణ్, బిఆర్ఎస్ నాయకులు కిరణ్ కుమార్ గురువారం రామకృష్ణాపూర్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులను విమర్శిస్తే ఊరుకునేది లేదని అన్నారు పైడిమల్ల నర్సింగ్ నీకు కనీస అవగాహ లేకుండా మాట్లాడుతున్నావు, నిన్ను చూస్తే దళిత సమాజం సిగ్గు పడుతుందని డాక్టర్ రాజా రమేష్ వైద్యునిగా వైద్య సేవలు అందిస్తూ ప్రజలకు సేవ చేస్తున్న బిఆర్ఎస్ నాయకుడు డాక్టర్ రాజా రమేష్ ను విమర్శించే స్థాయి నీది కాదని తెలిపారు నీవు ధో నంబర్ దందా చేసుకుంటూ, భూమి పంచాయతీలు చేస్తూ అమాయక ప్రజలను మోసం చేస్తూ బెదిరించి భయబ్రాంతులకు గురిచేసి సంపాదిస్తూ, రోజు పోలీసు స్టేషన్ కి వెళ్ళి సంతకాలు చేసే మీరు బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాజా రమేష్ ను విమర్శించడం సిగ్గు చేటు అని, దయ్యాలు వేదాలు అల్లినట్టు ఉందని ఎద్దేవ చేశారు. మా నాయకుడు బాల్క సుమన్ గురించి మాట్లాడితే ఊరుకునేది లేదని నువ్వు తెల్ల బట్టలు వేసుకొని తిరుగుతున్నవంటే అది మా బిఆర్ఎస్ పార్టీ నాయకులు, బాల్క సుమన్ పెట్టిన బిక్ష అని మర్చిపోకు అని ఒక్క దళిత నాయకుడి హోదాలో ఉండి ఇంకో దళిత నాయకుడిని విమర్శిస్తావా మర్యాద ఇవ్వకుండ మాట్లాడితే నీకు తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ లు జిలకర మహేష్ కిరణ్ కుమార్, జాడి మహేష్,కొండ కుమార్, శ్రీకాంత్, శివ, మణి, కంది క్రాంతి, సాయి దేవి, మణి కుమార్, స్వరూప తదితరులు పాల్గొన్నారు.


# అల్ఫోర్స్ టైనీటాట్స్‌లో ఘనంగా గ్రీన్ కార్నివల్..

(ప్రత్యక్ష సాక్షి, కరీంనగర్)



చెట్లను కాపాడడం మరియు పెంచడం ప్రాథమిక విధిగా భావించాలని తద్వారా సమాజంలో కాలుష్యాన్ని అరికట్టగలమని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి గారు స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ టైనీ టాట్స్ పాఠశాలలో ఏర్పాటు చేసినటువంటి ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకృతిని ప్రేమించడం, పర్యావరణాన్ని పరిరక్షించడం ప్రతి విద్యార్థి బాధ్యత అనే గొప్ప సందేశంతో నేడు పాఠశాలలో గ్రీన్ కార్నివల్ కార్యక్రమాన్ని అత్యంత సృజనాత్మకంగా నిర్వహించడం జరిగిందని వారు చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ పై అవగాహన కల్పించే గ్రీన్ ఎగ్జిబిషన్ వ్యర్థాలతో అద్భుత వస్తువుల తయారీ, మొక్కల ప్రదర్శన, హరిత పోస్టర్లు పర్యావరణ ప్రతిజ్ఞ తదితర కార్యక్రమాలతో కార్యక్రమాన్ని చక్కగా నిర్వహించారు.. పలు అంశాలపై రూపొందించినటువంటి నమూనాలను ఢ పోస్టర్లను వారు ఆవిష్కరించారు. విద్యార్థులు ఆకుపచ్చని రంగు దుస్తులలో విచ్చేసి సంబరాలకు వన్నె తెచ్చారు మరియు ప్రాంగణం మొత్తం ఆకు పచ్చని వస్తువులతో అలంకరించి విద్యార్థుల ఉత్సాహాన్ని ఢ ఆనందాన్ని రెట్టింపు చేశారు.. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# వేసవి వ్యాధులు.. తీసుకోవాల్సిన జాగ్రత్తలు



వేసవి ఎండలతో అనేక రుగ్మతలు వ్యాపిస్తుండటం సహజం. డీ హైడ్రేషన్ నుంచి ఫుడ్ పాయిజనింగ్ వరకూ కొన్ని వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. చాలా వ్యాధులు వైరస్‌ల వల్ల వస్తాయి. పరిశు భ్రతకు ఎక్కువ శ్రద్ధ వహించాలి. తరచుగా చేతులు, కాళ్లు కడుక్కోవాలి. ప్రయాణం చేసేటప్పుడు హ్యాండ్ శానిటైజర్ ఉపయోగించటం మర్చిపోవద్దు. శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచుకోవటం చాలా అవసరం. వేసవిలో ఎదురయ్యే ఆరోగ్య సమస్యల వివరాలు ఇవిగో వడదెబ్బ (సన్‌స్ట్రోక్) : ఎండలో ఇష్టానుసారంగా తిరిగినా, నీరు తక్కువగా తీసుకున్నా వడదెబ్బ తగిలే ప్రమాదం ఉంది. శరీర ఉష్ణోగ్రత 104 డిగ్రీల కంటే ఎక్కువగా ఉన్నా, అయోమయం, గుండె వేగంగా కొట్టుకోవడం, శ్వాస తీసుకోవటంలో ఇబ్బంది, చెమట పట్టకపోవటం, కాళ్ళూ చేతుల నొప్పులు, శరీరం తిమ్మిరి, వాంతులు, తలనొప్పి, స్పృహకోల్పోవటం వంటివి వడదెబ్బ లక్షణాలు. వడదెబ్బ తగిలిన వ్యక్తి శరీరాన్ని చల్లబర్చాలి. తడిగుడ్డతో శరీరమంతా తుడవాలి. నీళ్లు తాగించి వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లటం ఉత్తమం. ఈ సమస్య రాకుండా ఉండాలంటే తీరు ఎక్కువగా తాగాలి. నిమ్మరసం, కొబ్బరినీరు, గ్లూకోజ్ డి వంటివి తీసుకోవాలి. ఇంట్లో ఎలక్ట్రోరల్ ఫౌడర్ లేదా ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉంచుకోండి. అవి అందుబాటులో లేకపోతే చక్కెర, ఉప్పు కలిపిన నీరు తాగండి. విషాహారం (ఫుడ్‌పాయిజనింగ్) : ఆహారం ద్వారా వ్యాపించే వ్యాధులు వేసవిలో సాధారణం. ఇవి ఎక్కువగా హానికారక బ్యాక్టీరియా, పరాన్నజీవుల వల్ల వస్తాయి. అధిక వేడికారణంగా ఆహారం త్వరగా పాడవుతుంది. అలాంటి ఆహారం తీసుకోవటం వల్ల ఫుడ్ పాయిజనింగ్ అయ్యే ప్రమాదం ఉంటుంది. ఆహారం చెడిపోకుండా చూసుకోవాలంటే బాగా ఉడికించాలి. వండిన ఆహారాన్ని బయట వేడిలో ఉంచినప్పుడు బ్యాక్టీరియా పెరుగుతుంది. ఈ సమస్యను అధిగమించేందుకు తాజా ఆహారాన్ని తినటం ముఖ్యం. మసాలాలతో కూడిన ఆహారాన్ని తగ్గించాలి.

కంటి ఇన్ఫెక్షన్ : ఈ కాలంలో కనిపించే కొన్ని సాధారణ కంటి వ్యాధుల్లో కంటి వాపు, అలెర్జీ, కంజక్టివైటిస్ ఉంటాయి. తగినంత విశ్రాంతి కళ్లకు ఇవ్వాలి. వాటిపై ఒత్తిడి తగ్గించాలి. మీ కళ్ళు, ముఖాన్ని క్రమం తప్పకుండా శుభ్రమైన నీటితో కడగాలి. ఎండలో బయటకు వెళ్తే కళ్లజోడు వాడటం మంచిది. సమస్యలు వస్తే డాక్టరు సిఫారసు మేరకు ఐడ్రాప్స్, మందులు వాడాలి.

చర్మ సమస్యలు : సూర్యుడి అతినీలలోహిత కిరణాలు వల్ల చర్మంలోని కణాలు దెబ్బతింటాయి. ఎండలో ఎక్కువగా తిరిగితే చర్మం కమిలిపోతుంది. అధిక తేమ, వేడి కారణంగా చర్మంపై ఎరుపు దద్దుర్లు, స్వేద గ్రంథులు మూసుకుపోవటం వంటి సమస్యలు ఉత్పన్నమవుతాయి. చెమట వల్ల మచ్చలు, దురద మంట వస్తుంది. చర్మ సమస్యలు రాకుండా ఉండా లంటే వేసవిలో సన్‌స్క్రీన్ లోషన్లు వంటివి కూడా ఉపయోగించొచ్చు. వాడిన దుస్తులను ఉతక్కుండా మళ్లీ వాడకూడదు. చెమట ఎక్కువగా పడుతున్నం దున స్నానం రెండుమూడు సార్లు చేయొచ్చు. శరీరానికి గాలి తగిలేలా వదులైన, చెమట పీల్చే కాటన్ దుస్తులు ధరించటం మేలు.

అతిసార : ఎండవేడి కారణంగా ఆహారం త్వరగా పాడైపోతుంది. అలాంటి ఆహారం తీసుకుంటే వేసవిలో విరోచనలు సాధారణం. కలుషిత ఆహారం తినటం, నీరు తాగటం, మద్యపాన అలవాట్లు డయేరియాకు దారితీస్తాయి. అతిసారం నుంచి దూరంగా ఉండటానికి నీటిని మరిగించిన తర్వాత మాత్రమే తాగటం అలవాటుగా చేసుకోవాలి. కూరగాయలను ముక్కలుగా చేయటానికి ముందు, తర్వాత వాటిని బాగా కడగాలి. ఇళ్లల్లో ఆహార పదార్థాలపై ఈగలు వాలకుండా చూసుకోవాలి. పాడైనవి కాకుండా వేడి వేడి ఆహార పదార్థాలు తీసుకోవటం మేలు.

చికెన్‌పాక్స్ : చికెన్‌పాక్స (అమ్మోరు) చాలా సాధారణ వేసవి వ్యాధుల్లో ఒకటి. ఇది అధిక జ్వరంతో శరీరంపై ఎరుపురంగులో ఉండే చిన్న దద్దుర్లు రూపంలో ప్రారంభమవుతుంది. ఇది పిల్లల్లో తక్కువ రోగ నిరోధకశక్తి ఉన్న వారిలో సాధారణంగా కనిపిస్తుంది. ఇది అంటువ్యాధి. అందువల్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి. ఇది సోకినప్పుడు బయటకు తిరగకుండా ఇంట్లో ఉండటమే మేలు. మంచి మందులు అందుబాటులో ఉన్నాయి. త్వరగా తగ్గే వీలుంది.

తట్టు : మీజిల్స్ మరో సాధారణ వేసవి వ్యాధి. మీజిల్స్‌కు కారణమయ్యే పారామిక్సో వైరస్ వేసవిలో వేగంగా సంతానోత్పత్తి చేస్తుంది. దీని ప్రారంభ లక్షణాలు దగ్గు, అధిక జ్వరం, గొంతునొప్పి, కళ్లు ఎర్రబడటం, తరువాతి దశలో, చిన్న తెల్లటి మచ్చలు ఏర్పడతాయి. మీజిల్స్ దద్దుర్లు శరీరం అంతటా కనిపిస్తాయి. మందులు వాడితే తగ్గిపోతుంది.

కామెర్లు : నీటి ద్వారా సంక్రమించే వ్యాధి. ఇది హైపటైటిస్ ఎ వల్ల వస్తుంది.ప్రధానంగా కలుషిత మైనఆహారం, నీటి వినియోగం వల్ల వస్తుంది.సకాలంలో చికిత్స చేయకపోతే ఈవ్యాధికాలేయం పనితీరును ప్రభావితం చేస్తుంది. ఇది పిత్తం అధిక ఉత్పత్తికి దారితీస్తుంది.

టైఫాయిడ్ : జ్వరం వస్తే సొంత వైద్యంతో నిర్లక్ష్యం చేయొద్దు. జ్వరంతోపాటు తలనొప్పి, నీరసంగా ఎక్కువగా ఉంటే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. అపరిశుభ్ర ఆహారం, నీరు తీసు కోవటం వల్ల ఈ సమస్య వస్తుంది. కలుషిత ఆహారం, నీటి వనరులు బ్యాక్టీరియాకు సంతానోత్పత్తికి ప్రదేశంగా మారతాయి. టైఫాయిడ్ వస్తే బలహీనత, ఆకలిలేకపోవటం, కడుపులో నొప్పి, అధిక జ్వరం వంటి లక్షణాలు కన్పిస్తాయి.

గవదబిళ్ళలు : వేసవి వ్యాధుల్లో గవదబిళ్లలు అత్యంత అంటువ్యాధి. ఈ వైరల్ వ్యాధి పిల్లలను ప్రభావితం చేస్తుంది. ఈ అంటువ్యాధి సోకిన వ్యక్తి దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు వ్యాపిస్తుంది. లాలాజల గ్రంథివాపు, కండరాలనొప్పి, జ్వరం, తలనొప్పి, ఆకలి లేకపోవటం, బలహీనత వంటి లక్షణాలు కన్పిస్తాయి.

తలనొప్పి : అధిక ఉష్ణోగ్రతలతో తలనొప్పి ఎక్కువగా కనిపిస్తుంది. వేడి వల్ల వచ్చే తలనొప్పి శరీరం వేడికి ప్రతి స్పందించటం వల్ల కూడా వస్తుంది.

పైన పేర్కొన్న వ్యాధులకు అధునాతనమైన మందులు అందుబాటులో ఉన్నాయి. డాక్టరు సలహా మేరకు వాటిని ఉపయోగిస్తే అవి నియంత్రణలోకి వస్తాయి.

ఈ చిట్కాలు పాటించండి: తరచూ మంచినీరు, నిమ్మకాయ ద్రావణంతోపాటుగా ఎక్కువ మజ్జిగ తీసుకోవాలి. నారింజ, దానిమ్మ వంటి పండ్లను తినాలి. మధ్యాహ్నం 12 నుంచి 3 గంటల వరకూ బయటకు వెళ్లకండి. క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. సూర్యకాంతికి గురి కావడాన్ని తగ్గించండి. ఉదయం లేదా సాయంత్రం మాత్రమే వ్యాయామం వంటి కార్యక్రమాలను చేయండి. కళ్ల సంరక్షణ కోసం కూలింగ్ గ్లాసులు పెట్టుకోవాలి. లేతరంగు, తేలికైన వదులుగా ఉండే కాటన్ దుస్తులు ధరించాలి. బ్యాక్టీరియాతో ఉండే స్ట్రీట్‌ఫుడ్ తినొద్దు ప్యాకింగ్ చేసిన పండ్లు, కూరగాయలు తీసుకోవద్దు. పండ్లు, కూరగాయల వినియోగాన్ని పెంచండి. ఆల్కహాల్, కెఫైన్ తీసుకోవద్దు. కూల్‌డ్రింక్స్ తాగొద్దు.



## యాలకులను తిని గోరు వెచ్చని నీళ్లను తాగండి..

### రెండు పూటలా ఇలా చేస్తే ఎంతో మేలు జరుగుతుంది..

యాలకులనిమనం ఎంతో పూర్వకాలంనుంచే వంట ఇంటి మసాలా దినుసుగా ఉపయోగిస్తున్నాం. యాలకులను వేస్తే వంటకాలకు చక్కని రుచి, వాసన వస్తాయి. ఎక్కువగా మసాలా వంటల్లో యాలకులను వేస్తుంటారు. అయితే ఆయుర్వేద ప్రకారం యాలకులు ఎన్నో అద్భుతమైన ఔషధ గుణాలను కలిగి ఉంటాయి. యాలకుల్లో అనేక సమ్మేళనాలు ఉంటాయి.ఇవి మనల్నిఆరోగ్యంగాఉంచుతాయి. రోగాల నుంచి రక్షిస్తాయి. యాలకులను ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. యాలకుల్లో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. కనుక యాలకులను రోజూ తింటుంటే వాపులు, నొప్పులు తగ్గుతాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. కీళ్లు, మోకాళ్ల నొప్పులు ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది.

**జీర్ణ సమస్యలకు..:** రోజూ భోజనం చేసిన అనంతరం రెండు పూటలా ఒక యాలక్కాయను తిని ఒక గ్లాస్ గోరు వెచ్చని నీళ్లను తాగుతుండాలి. దీంతో జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. జీర్ణ క్రియ సాఫీగా జరుగుతుంది. పొట్టలో గ్యాస్ ఏర్పడదు. కడుపు ఉబ్బరం, అసిడిటీ నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే మలబద్ధకం కూడా తగ్గుతుంది. పేగుల్లో ఉండే వ్యర్థాలు సులభంగా బయటకు పోతాయి. జీర్ణ వ్యవస్థ శుభ్రంగా మారుతుంది. యాలకులను తిని గోరు వెచ్చని నీళ్లను తాగితే గొంతు, ఊపిరితిత్తుల్లో ఉండే కఫం పోతుంది. దగ్గు, జలుబు, ఆస్తమా వంటి శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. శ్వాస మార్గాల్లో ఉండే అడ్డంకులు పోతాయి. శ్వాస సరిగ్గా ఆడుతుంది.

**గాఢ నిద్రకు..:** యాలకుల్లో ఒత్తిడిని తగ్గించే సమ్మేళనాలు ఉంటాయి. యాలకులను రోజూ తింటే ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది. రాత్రి పూట చక్కగా నిద్ర పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. యాలకుల్లో డై యురెటిక్ గుణాలు ఉంటాయి. అందువల్ల యాలకులను తింటే శరీరంలోని వ్యర్థాలు, టాక్సిన్లు బయటకు పోయి శరీరం అంతర్గతంగా శుభ్రంగా మారుతుంది. శరీరం డిటాక్స్ అవుతుంది. రోగాల నుంచి రక్షణ లభిస్తుంది. యాలకుల్లో యాంటీ మైక్రోబియల్ గుణాలు ఉంటాయి. ఇవి నోట్లో ఉండే బ్యాక్టీరియాను నిర్మూలిస్తాయి. దీంతో నోటి దుర్వాసన తగ్గుతుంది. దంతాలు, చిగుళ్లు దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి. చిగుళ్ల నుంచి రక్తం కారే సమస్య తగ్గుతుంది.

**క్యాన్సర్ రాకుండా అడ్డుకోవచ్చు..:** యాలకుల్లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్ వల్ల మన శరీరానికి కలిగే నష్టాన్ని నివారిస్తాయి. దీంతో కణాలు సురక్షితంగా ఉంటాయి. ఫలితంగా క్యాన్సర్ రాకుండా అడ్డుకోవచ్చు. గుండె పోటు రాకుండా రక్షిస్తాయి. అధిక బరువు ఉన్నవారు రోజూ యాలకులను తిని నీళ్లను సేవిస్తుంటే ఫలితం ఉంటుంది. శరీర మెటబాలిజం పెరుగు తుంది. క్యాలరీలు ఖర్చయి కొవ్వు కరుగుతుంది. బరువు నియంత్రణ లో ఉంటుంది. గుండె ఆరోగ్యానికి యాలకులు ఎంతో మేలు చేస్తాయి. వీటిని రోజూ తింటే రక్త సరఫరా మెరుగు పడుతుంది. ఇది బీపీని తగ్గిస్తుంది. హైబీపీ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుం ది. ఇలా యాలకులను తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. రోజూ ఉదయం, సాయంత్రం తింటే ఎక్కువ ఫలితం ఉంటుంది.

## మామిడి బొప్పాయి సలాడ్




కావలసిన పదార్థాలు సన్నగా తరిగిన మామిడి పండు, బొప్పాయి పండు ముక్కలు : ఒక కప్పు చొప్పున, పచ్చిమిర్చి : రెండు, కొత్తిమీర తురుము : ఒక టీస్పూన్, వేయించిన పల్లీలు : పావు కప్పు, ఉప్పు : తగినంత, ఆలివ్ ఆయిల్ : రెండు టీస్పూన్లు, మిరియాల పొడి : పావు టీస్పూన్, వెల్లుల్లి రెబ్బలు : నాలుగు, తెల్ల నువ్వులు : రెండు టీస్పూన్లు. తయారీ విధానం ఒక గిన్నెలో మామిడి, బొప్పాయి ముక్కల్ని వేసి, చిన్నగా తరిగిన పచ్చిమిర్చి ముక్కలు, కొత్తిమీర తురుము, వేయించిన పల్లీలు, తగినంత ఉప్పు, ఆలివ్ ఆయిల్, మిరియాల పొడి, తురిమిన వెల్లుల్లి వేసి బాగా కలపాలి. చివరిగా నువ్వులు వేసి మరోసారి కలుపుకొంటేనోరూరించే మామిడి బొప్పాయి సలాడ్ సిద్ధం.

# భయం నుంచే కోపం!

కోపం, క్రోధం, ఆగ్రహం.. భయం–అన్నీ ఒక్కటే. కోపం తాటాకు మంటలా క్షణికం అయితే, క్రోధం చింతనిప్పులా తీవ్రతరం.. దీర్ఘకాలికం అని చెబుతారు. మనిషన్న తర్వాత కోపం సహజం. కానీ, అది క్రోధంగా మారకూడదు. ఈ క్రోధం ఎదుటివారిని ఎంతవరకూ కాలుస్తుందో తెలియదు కానీ, తనను మాత్రం తక్షణం కాలుస్తుంది. విచక్షణ కోల్పోయేలా చేస్తుంది. ఓ సింహం తన కంటబడిన కోతిని వెంటాడుతుంది. అది ప్రాణ భీతితో ఎత్తైన చెట్టు ఎక్కింది. కోతి తప్పించుకుందన్న అక్కసు, ఆక్రోశంతో ఊగిపోయిన సింహం%ౌ%పట్టలేని క్రోధంతో ఆ చెట్టును కూల్చేస్తుంది. అది కాస్తా తనమీదే పడటంతో.. ఆ చెట్టుకింద పడి సింహం చచ్చిపోతుంది. అందుకే 'తన కోపమే తన శత్రువు' అంటారు. 'విచక్షణా జ్యోతి.. కోపమనే సుడిగాలికి కొండెక్కుతుంది' అన్న అమెరికన్ తత్వవేత్త రాబర్ట్ ఇంగర్ సాల్ మాట అక్షర సత్యం. ఎర్రగా కాలిన నిప్పు కణికలను ఎవరిపైనైనా విసరాలనుకుంటే.. ముందు మన చెయ్యి కాలుతుందన్న విషయం మర్చిపోకూడదు. కోపం భయం మధ్య సంబంధం చాలా సంక్లిష్టమైనది.. సహజమైనది. అది లింగవివక్షనూ వదిలిపెట్టలేదు. తత్వవేత్త మార్తా నస్బామ్ 'యాంగర్ అండ్ ఫర్గివ్‌నెస్'లో రాసినట్లుగా.. 'మగ' అనే లేబుల్ వేయబడిన శిశువు ఏడుపు సాధారణంగా కోపంగా వున్నట్లు అర్థం చేసుకుంటారు. కానీ ఏడుస్తున్న ఆడపిల్ల 'భయం'తో ఏడుస్తున్నట్లుగా పరిగణించబడుతుంది. ఇక్కడ ఏడుస్తున్న చర్య ఒక్కటే. వివరణ మాత్రం లింగపరమైనది. కోపంగా వున్న స్త్రీ ఉన్మాదంగా వుంటుంది. ఆమెలో ఏదో తప్పు వుంది. అదే కోపంగా వున్న పురుషుడు వీరుడు. ఈ వివక్ష సమాజ దృక్కోణంలోనే కాదు, కోపం వ్యక్తీకరణలోనూ వేళ్లూనుకుంది.

కోపం, పగ, ద్వేషం..వంటి వాటిని బలమైన అంశాలుగా సినిమాల్లో, కథలు, పురాణాల్లో చూస్తాం. అన్యాయాన్ని సరిచేయడం, న్యాయాన్ని పరిరక్షించడం ఒక భాగం. అయితే, పగ తీర్చుకోవడం అనేది ధైర్యానికి సూచిక అనుకుంటారుగానీ, వాస్తవానికది భయానికి ప్రతీక. తన సోదరికి జరిగిన అవమానానికి ప్రతీకారం తీర్చుకోవాలన్న రావణుడి ప్రయత్నం లంక నాశనానికి కారణమైంది. 'ప్రతి మనిషిలోనూ 160 రకాల భయాలుంటాయి' అంటాడు మనస్తత్వ శాస్త్ర పితామహుడు సిగ్మండ్ ఫ్రాయిడ్. ఏదోక విషయంలో అతిగా భయపడేవాళ్లే ఎక్కువ కోప్పడతారన్నది నిరూపితమైన అంశం. ఔరంగజేబు అప్పుడెప్పుడో ఏదో చేశాడని, ఇప్పుడు పగ తీర్చుకోవాలనుకోవడం, ఆతని సమాధి తవ్వేయాలనుకోవడం అంటే%ౌ% భయం వల్ల కాక మరేమిటి? దేశ జనాభాలో మైనారిటీగా వున్న ముస్లిం, మైనారిటీల పట్ల అంత భయం ఎందుకు? చేతగానితనాన్ని, అసమర్థతని కప్పిపుచ్చుకోడానికి ప్రజల దృష్టి మళ్లించడానికి భయంతో చేస్తున్న ఎదురుదాడి తప్ప మరోటి కాదు. నెల్సన్ మండేలా తన జీవితమంతా నిర్బంధంలోనే గడిపారు. ఆయన బయటికి వచ్చిన తర్వాత దీనికి కారణమైన వారిపై తప్పుడు కేసులు పెట్టి, పగ తీర్చుకునే ప్రయత్నం చేయలేదు. దానికి ప్రత్యామ్నాయంగా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడం, దాని బలోపేతం చేయడంపై దృష్టి



పెట్టారు. అందువల్లే ఆయన ప్రపంచ ప్రఖ్యాతి పొందారు. నోబెల్ శాంతి పురస్కారం అందుకున్నారు. గాంధీ హిందూ మతానికి ఏదో ద్రోహం చేశాడన్న పేరుతో గాడ్సే ఆయన్ని కాల్చి చంపాడు. నిజానికి మత ఘర్షణల చిచ్చు నుంచి భారతదేశాన్ని కాపాడినందుకు ఆయనంటే వాళ్లకి భయం. కోపం, పగ, ద్వేషం నుంచి మానవత్వ విలువలు పెరగవు. కోపం మానవత్వాన్ని హరిస్తుంది. విచక్షణ మందగిస్తుంది. అప్పుడిక మనిషి పశుప్రాయుడే. ఇదొక ఆటవిక లక్షణం మాత్రమే. ఈ తరహా జంతు లక్షణాలను గొప్పగా చిత్రీకరించుకొని సినిమాల్లోనే కాకుండా జీవితంలో కూడా ఆ కోపం ప్రదర్శించకపోతే నువ్వేదో చేతగాని వాడనుకుంటారేమోనన్న భయం. కోపం యొక్క గుండె తరచుగా ప్రతీకారాన్ని కోరుకుంటుంది' అంటారు నస్బామ్. ఈ మానవ బలహీనతను తమ రాజకీయ ప్రయోజనాలకు రెచ్చగొట్టి వాడుకోజూసే వారిలో మానవత్వం వుంటుందా? వారిని నాగరికులుగా పరిగణించగలమా?

## రోజూ గుప్పెడు నట్స్‌ను తింటే ఇన్ని ఉపయోగాలు ఉన్నాయా..?

**ఇవి తెలిస్తే వెంటనే తినడం మొదలు పెడతారు..!**

బాదంపప్పు, జీడిపప్పు, పిస్తా, వాల్ నట్స్. ఇలా మనకు తినేందుకు అనేక రకాల నట్స్ అందుబాటులో ఉన్నాయి. కానీ ధర ఎక్కువ ఉంటుందని, లేదా మరేదైనా ఇతర కారణాల వల్ల ఈ గింజలను చాలా మంది తినడం లేదు. కానీ వాస్తవానికి ఈ గింజలను తింటే మనకు ఎన్నో లాభాలు కలుగుతాయి. వీటిన్నింటినీ కలిపి రోజుకు గుప్పెడు మోతాదులో రాత్రి పూట నీటిలో నానబెట్టాలి. మరుసటి రోజు ఉదయం తినాలి. ఇలా ఈ గింజలను తినడం వల్ల మనకు ఎన్నో లాభాలు కలుగుతాయి. నట్స్ మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వీటిల్లో యాంటీ ఆక్సిడెంట్లతోపాటు విటమిన్లు, మినరల్స్ అధికంగా ఉంటాయి. ముఖ్యంగా బాదం, జీడిపప్పు, పిస్తా, వాల్ నట్స్, పల్లీలు వంటి గింజల్లో ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. ఇవి గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి.

గుండె ఆరోగ్యానికి..: చేపలను తినడం వల్ల లభించే ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఈ గింజల్లోనూ ఉంటాయి. అందువల్ల చేపలను తినలేని వారికి ఈ గింజలు మంచి ఆహారం అని చెప్పవచ్చు. ఈ గింజల్లో కొలెస్ట్రాల్ ఉండదు. కానీ వీటిల్లో కొలెస్ట్రాల్ ఉంటుందని, అది గుండెకు హాని చేస్తుందని అనుకుంటారు. అందులో ఎంత మాత్రం నిజం లేదని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. అలాగే ఈ నట్స్‌ను మోతాదులో తింటేనే అనేక ప్రయోజనాలు కలుగుతాయి. దేన్నీ అతిగా తినరాదు అనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. ఈ నట్స్‌ను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల శరీరంలో ఉండే ఎల్‌డీఎల్ (చెడు కొలెస్ట్రాల్) తగ్గుతుంది. హెచ్‌డీఎల్ (మంచి కొలెస్ట్రాల్) పెరుగుతుంది. దీని వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

జీర్ణ సమస్యలకు..: నట్స్‌లో ఉండే ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు రక్తనాళాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. దీంతో రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. దీని వల్ల హార్ట్ ఎటాక్ రాకుండా ఉంటుంది. నట్స్‌లో ఉండే పీచు బరువు తగ్గడానికి సహాయం చేస్తుంది. ఈ నట్స్‌ను తింటే ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. కడుపు నిండిన భావనతో ఉంటారు. దీంతో జంక్ ఫుడ్ జోలికి వెళ్లరు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. నట్స్‌ను తినడం వల్ల జీర్ణ క్రియ మెరుగు పడుతుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. వీటిల్లో ఉండే ఫైబర్ గ్యాస్, అసిడిటీ, మలబద్ధకం, అజీర్తి వంటి సమస్యలను తగ్గిస్తుంది. నట్స్‌ను ఆహారంలో భాగం చేసుకుంటే డయాబెటిస్ వచ్చే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయని సైంటిస్టుల అధ్యయనాల్లో తేలింది.

విటమిన్ ఇ అధికం..: నట్స్‌లో విటమిన్ ఇ సమృద్ధిగా ఉంటుంది. ఇది రక్త నాళాల్లో కొవ్వు చేరకుండా చూస్తుంది. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. గుండె పోటు రాదు. పక్షవాతం వంటి జబ్బులు రాకుండా నివారిస్తుంది. నట్స్‌లో వృక్ష సంబంధ స్టెరాల్స్ అనే సమ్మేళనాలు ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్ తగ్గేందుకు దోహదం చేస్తాయి. గింజల్లో ఉండే ఎల్–ఆర్గినైన్ అనే సమ్మేళనం రక్త నాళాలను సాగేలా చేస్తుంది. దీంతో రక్త నాళాలు గట్టి పడకుండా ఉంటాయి. ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఈ విధంగా పలు



నట్స్‌ను ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ప్రయోజనాలను పొందవచ్చు. అయితే అన్ని నట్స్‌ను తినకపోతే ఏదైనా ఒక రకానికి చెందిన నట్స్‌ను అయినా రోజూ గుప్పెడు మోతాదులో తినే ప్రయత్నం చేయాలి. దీంతో అనేక ప్రయోజనాలను పొందవచ్చు.

# ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు, రీఫిల్ సబ్సిడీ, గ్యాస్ వినియోగ పరిస్థితులపై కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య

ప్రత్యక్ష సాక్షి, న్యూఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి

వరంగల్ పార్లమెంట్ నియోజక వర్గంలోని పేద కుటుంబాలకు అందుతున్న ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు, రీఫిల్ సబ్సిడీ, గ్యాస్ వినియోగ పరిస్థితులపై కేంద్ర ప్రభుత్వాన్ని వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య లోక్‌సభలో ప్రశ్నించారు. గత మూడేళ్లలో వరంగల్ పార్లమెంట్ పరిధిలో ఎన్ని ఉజ్వల కనెక్షన్లు ఇచ్చారు? పేద కుటుంబాలు గ్యాస్ సిలిండ ర్లను నిరంతరం వినియోగిం చేలా రీఫిల్ ధరలను అందు బాటులో ఉంచేందుకు కేంద్రం తీసుకున్న చర్యలు ఏమిటి? అనే అంశాలపై వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య లోక్‌సభలో కేంద్ర ప్రభుత్వాన్ని వివరణ కోరారు. ఈమేరకు కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు శాఖ సహాయ మంత్రి సురేష్ గోపీ లిఖితపూర్వక సమాధానం ఇస్తూ వరంగల్ పార్లమెంట్ పరిధిలో 2026 జూలై 1 నాటికి 1.22 లక్షల ప్రధానమంత్రి ఉజ్వల యోజన గ్యాస్ కనెక్షన్లు ఉన్నట్లు వెల్లడించారు. 2023- 24లో 2,928, 2024-25లో 84, 2025-26లో 2,835 కనెక్షన్లు మంజూరు చేసినట్లు కేంద్రం తెలిపింది. జిల్లాల వారీగా జనగామలో 1,825, హనుమ కొండలో 1,359, వరంగల్‌లో 760, జయశంకర్ భూపాల పల్లిలో 1,903 కనెక్షన్లు గత మూడేళ్లలో విడుదలైనట్లు వివరించింది. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ, పేద మహిళల జీవన



నాణ్యతను మెరుగు పర్చేందుకు ఉజ్వల పథకం ఎంత కీలకమైనా, కనెక్షన్ ఇచ్చినంత మాత్రాన లక్ష్యం నెరవేరినట్లు కాదని అన్నారు. ప్రతి పేద కుటుంబం ఆర్థిక ఇబ్బందులు లేకుండా గ్యాస్ సిలిండర్‌ను క్రమం తప్పకుండా రీఫిల్ చేసుకునే పరిస్థితులు కల్పించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందన్నారు. వరంగల్ పార్లమెంట్ పరిధిలో ఇంకా అర్హులైన కుటుంబాలు మిగలకుండా ఉజ్వల కనెక్షన్లు ఇవ్వాలని, రీఫిల్ సబ్సిడీని కొనసాగించడంతో పాటు అవసరమైతే మరింత పెంచాలని కేంద్రాన్ని కోరారు.

# సుల్తానాబాద్‌లో జయశంకర్ సార్‌కు ఘనంగా నివాళులు.. సూరశ్యామ్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు..



ప్రత్యక్ష సాక్షి , సుల్తానాబాద్

నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు ప్రతీక, తెలంగాణ సిద్ధాంతకర్త, తెలంగాణ ముద్దుబిడ్డ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి సందర్భంగా గురువారం పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ పట్టణంలో బిఆర్ యస్ పార్టీ ఆధ్వర్యంలో ఘన నివాళు లు అర్పించడం జరిగింది.. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ""జీవితాంతం తెలంగాణ రాష్ట్ర సాధననే లక్ష్యంగా, ఏకైక ఎజెండాగా చేసుకుని ఉద్యమించిన మహనీయుడు జయశంకర్ సార్ అని కొనియాడారు.. భవిష్యత్ తరాలకు జయశంకర్ సార్ స్ఫూర్తిని అందించాలనే సంకల్పంతో ఆయన జీవిత విశేషాలను పాఠ్యపుస్తకాల్లో చేర్చిన ఘనత కేసీఆర్ దే అని చెప్పారు, వ్యవసాయ విశ్వవిద్యాలయానికి, భూపాలపల్లి జిల్లాకు ఆయన పేరును నామకరణం చేయడంతో పాటు, ప్రతి ఏడాది ఆయన జయంతి, వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేలా నిర్ణయం తీసుకు న్నారు. జయశంకర్ సార్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని, ఆయన చూపిన మార్గంలో పయనించడమే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళి అని తెలిపారు...తెలంగాణ ఉద్యమకారులు, మాజీ ఎంపిటిసి సూర శ్యామ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ చైర్మన్ జూపల్లి సందీప్ రావు, మాజీ సర్పంచ్ బోయిని రాజ మల్లయ్య, పార్టీ పట్టణ అధ్యక్షులు పారుపల్లి గుణపతి, దయాకర్, క్యాదాసి చంద్రమౌళి, మోలుగురి అంజయ్య, శీలం శంకర్, గుర్రాల శ్రీనివాస్, కోయడ అరుణ్, గుడిపాటి శ్రీనివాస్, కలవల ఓదేలు, ఫకీర్ , బోయినీ శ్రీనివాస్,వేయికళ్ల నరేందర్, శేఖర్, సరేష్, పొన్నం సంపత్, కుమార్ బాబు, తాత సదానందం, కనవేని సతీష్‌లు పాల్గొన్నారు.

# క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో.. ఆగస్టు 10న జైల్ భరో కార్యక్రమాన్ని జయప్రదం చేయండి..

## సిఐటియు జిల్లా కోశాధికారి..బొట్ల చక్రపాణి



ప్రత్యక్ష సాక్షి వరంగల్ ప్రతినిధి

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక, రైతు వ్యవసాయ కూలీల,ప్రజా వ్యతిరేక విధానాలకు నిరస నగా ఆగస్టు 10న నిర్వహించే జైల్ భరో కార్యక్రమాన్ని కార్మి కులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కోశాధికారి బొట్ల చక్రపాణి పిలుపు నిచ్చా రు. గురువారం నడికూడా మండలంలో కార్మికులకు కరపత్రాలు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు. నాడు దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో నేడు కార్మికుల హక్కులు, ప్రజాస్వామ్య హక్కులు, సామాజిక భద్రతను కాపాడుకునేందుకు ఆగస్టు 10న దేశవ్యాప్తం గా జరగబోవు జైలు భరో కార్యక్రమం జాతీయ కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు పిలుపు నిచ్చాయని, ప్రజలు ప్రజాతంత్ర వాదులు పెద్ద ఎత్తున పాల్గొని, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు, నాలుగు లేబర్ కోడ్లు, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరించ డాన్ని, విత్తన సవరణ చట్టం, విద్యుత్ సవరణ చట్టాన్ని తీసుకురా వడం, మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ తొలగించి విబిజి రాంజీ పథకాన్ని, తీసుకురా వడం, న్యూక్లియర్ చట్టాన్ని, ఇన్సూ రెన్స్ రంగంలో ప్రైవేట్ పెట్టుబడులు 100% అనుమ తించడం లాంటి ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేయడం ద్వారా రేపు రానున్న రోజుల్లో దేశ ప్రజానీకం ఆర్థిక అసమానతలు పెరిగి దేశ సంపదను కార్పోరేట్ శక్తులు కట్టబెడుతుంది. అందుకే మోడీ అనుసరిస్తున్న కార్మిక రైతు వ్యవసాయ కూలీ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జరిగే జైల్ భరో కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొనలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పోచంపల్లి రవి కనక లక్ష్మి ఉపేంద్ర రాధా బండ సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు.. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే సంజయ్



డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్

జగిత్యాల జిల్లా మెట్‌పల్లి శ్రీ విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం మెట్‌పల్లి వారి ఆధ్వర్యంలో గురువారం ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఉపాధ్యాయులు జయంతి ఘనంగా నిర్వహించారు జయంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నియోజకవర్గ ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్‌హాహాసంఘ అధ్యక్షులు కొండ మురళి కొత్త బస్టాండ్ వద్ద ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా జయంతి వేడుకలు జరిపారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్‌హాహావారి అనుభవాలు తో తెలంగాణ సాధనకు అన్ని విధాల సలహాలతో ఉద్యమాన్ని ముందుకు నడిపించిన వ్యక్తి అని విద్యార్థులకు తెలంగాణపైఅవగాహన కల్పించడంలో ఉద్యమం ముందుకు సాగిందని వారి త్యాగ ఫలితమే తెలంగాణ సాధించామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు కొండా మురళి కార్యదర్శి ఇంద్రాల ఈశ్వర్ ఉపాధ్యక్షులు ఎదులాపురం కుమార్ కోశాధికారి మద్దె నపల్లి స్వామి గౌరవ అధ్యక్షులు కొడిమ్యాల వెంకటస్వామి చుతహరి గజేంద్ర భీష్మ,మ్యా డపు అశోక్‌హాహామ్యాడపు మురళి మ్యాడపు శ్రీనివాస్ మాలెపు ముత్తన్న మాణిక్యం గంగాధర్‌హాహారాజన్న వన తడుపుల తిరుపతి ,భూమేశ్వర్ రవి చంద్రగిరి రామకృష్ణ విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘ సభ్యులు అందరూ పాల్గొన్నారు.

# తాసిల్దార్ కార్యాలయం ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

యాదవరావు ప్రత్యక్ష సాక్షి కోటగిరి

నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల కేంద్రంలోని కోటగిరి తాసిల్దార్ కార్యాలయంలో తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ గంగాధర్ డిప్యూటీ ఎమ్మార్వో మధు సునీల్ ,సంధ్య, భీమ్రావు మనోజ్, జిపిఓ విటల్ ,రవి, నవీన్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు



# పద్మశాలి అసోసియేషన్ మెడికోవర్ హాస్పిటల్ సౌజన్యంతో మెట్‌పల్లిలోఉచిత వైద్య శిబిరం..

డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్

జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణంలో నార్త్ అమెరికన్ పద్మశాలి అసోసియేషన్ మరియు మెడికోవర్ హాస్పిటల్ గార్ల సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరంహాహాజరుగును ఈ సందర్భంగా కరపత్రం విడుదల చేశారు ఈ సందర్భంగా మెట్టుపల్లి మాజీ సర్పంచ్ కార్యక్రమ ఆర్గనైజర్ సాంబార్ ప్రభాకర్ మాట్లాడుతూ మెట్పల్లి పట్టణంలో 8 ఆగస్టు శనివారం రోజున ఉదయము నార్త్ అమెరికా పద్మశాలి అసోసియేషన్ మరియు మేడికోవర్ హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం జరుగును కావున పట్టణ గ్రామీణ ప్రజలు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇందులో వచ్చే ప్రముఖ డాక్టర్లు డాక్టర్ అన్నారపు నితిన్ గుండె వైద్య నిపుణులు డాక్టర్ అన్వేష్ ఎండ్ల క్యాన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ శ్రేయాన్స్ ఎముకలడ కీళ్ల వైద్య నిపుణులు డాక్టర్ నార్ల అచ్యుత్ ఎండి జనరల్ మెడిసిన్ గార్ల పర్యవేక్షణలోఉచిత వైద్య శిబిరం ఉచిత మందుల పంపిణీ జరుగును మరియు ఉచిత సేవలు జనరల్ ఫిజీషియన్ సంప్రదింపు గుండె షుగర్ పరీక్ష



బీపీ పరీక్ష ఈసీజీ రక్తహీనత పరీక్ష హిమోగ్లోబిన్ జిఎంవి బరువు పరిశీలన ఆరోగ్య పోషణ పై అవగాహన క్యాన్సర్ పరీక్షల అవగాహన ఎముకల నొప్పుల సలహా అవసరమైతే 2 డి ఏకో డాక్టర్ సూచనతో ఇతర వైద్య సలహాలు ఉచిత మందుల పంపిణీ ప్రతి ఒక్కరూ ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో ధర్మపురి వేణుగోపాల్ బీమనాథ్ సత్యనారాయణ జోగ జగదీశ్వర్ గజం రవి పోతు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మాస్టర్ జీ కళాశాల ఆడిటోరి యంలో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

## ఓబీసీ చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు





సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

తెలంగాణ సిద్ధాంతకర్త, తొలి మలిదశ ఉద్యమకారుడు, ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సర్ పుట్టినరోజు సందర్భంగా ఆర్గనైజేషన్ ఫర్ బ్యాక్వర్డ్ క్లాసెస్(ఓబీసీ )స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో హంటర్ రోడ్ లోని మాస్టర్ జీ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహిం చారు. జన్మదినాన్ని పురస్కరిం చుకొని కళాశాలలో విద్యార్థి ని,విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూడా మాజీ చైర్మన్,ఓబిసి చైర్మన్ ఎస్ . సుందర్ రాజ్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సుందర్ రాజ్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమానికి ఒక దశ-దిశ దిక్సూచి సిద్ధాంతకర్త తన జీవితాన్ని ధారబోసి లక్షలాదిమంది ఉద్యమకారు లను తయారు చేశారని గుర్తుచేశారు. ప్రొఫెసర్ జయ శంకర్ నీళ్ళు,నిధులు,నియమా కుపైన అప్పటి ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం తెలంగాణ ప్రజల పట్ల విద్యార్థుల పట్ల రైతాంగం పట్ల విపక్షతను ప్రజలకు చాటి చెప్పి ఉత్తేజ పరిచి పోరాటాల వైపు మళ్లించిన వ్యక్తి జయశంకర్ సార్ అని కొనియాడారు..

జయశం కర్ సార్ జన్మదిన సందర్భంగా ఆయన పుట్టినరోజును తెలం గాణ అస్తిత్వదినమని తెలం గాణ ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో జయశంకర్ సార్ కొలీగ్, ఓబీసీ జనరల్ సెక్రెటరీ ప్రొఫెసర్ గడ్డం భాస్కర్ మాట్లాడుతూ,తెలంగాణలో ఉన్న ప్రతి ఆర్థిక పరిస్థితి పైన అధ్యయనం చేసి తెలంగాణ రాక ముందుకు టీచర్లకు అధ్యాపకులకు విద్యార్థులకు ప్రవేట్ లో ఉన్న అన్ని సెక్టార్ల ప్రజలకు చైతన్య పరిచిన వ్యక్తి జయశంకర్ అన్నారు. జయశం కర్ సార్ చరిత్ర తెలుసుకుంటే ప్రతి విద్యార్థి విద్యార్థిని, విద్యార్థులు తమ జీవితాలను సక్రమార్గం లో ఉంటారన్నారు.. ఈ కార్యక్రమంలో తెలంగాణ లెక్చరర్స్ ఫోరం స్టేట్ అడ్వైజర్ వేణుమాధవ్, గౌడ సంఘం అధ్యక్షుడు బోనగాని యాదగిరి గౌడ్, బండా వివేకానందం, తెలంగాణ సమాలోచన అధ్యక్షుడు శ్రీనివాస్, నాగ రాజు,రాజ్ కుమార్ , రావుల గుండేటి చక్రపాణి , అధ్యాప కులు, విద్యార్థినీ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

# మెట్‌పల్లి లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవ కార్యక్రమం



డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్

జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణంలోలయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలోగురువారం లయన్స్ క్లబ్ అధ్యక్షులు వేల్పుల శ్రీనివాసరావుహాఅధ్యక్షతన తల్లిపాల వారోత్సవం సందర్భంగా మెట్‌పల్లిలో గవర్నమెంట్ హాస్పిటల్ ప్రవేట్ హాస్పిటల్లో పండ్ల పంపిణి చేశారు అనంతరం అధ్యక్షులు మాట్లాడుతూ ప్రతి తల్లి పిల్లలకు తల్లిపాలు ఇవ్వాలని తల్లిపాలు పుట్టిన బిడ్డకు అమృతతో సమానమని దీనిని ప్రతి ఒక్క తల్లులు గ్రహించి పిల్లలకు పౌష్టిక ఆహారమైన తల్లిపాలు ఇవ్వాలని అన్నారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వెల్పుల శ్రీనివాస్ రావు సెక్రటరీ బొమ్మెల శివ ట్రెజరర్ జోగ జగదీశ్వర్ ఇల్లెందుల శ్రీనివాస్ దొంతుల ఆంజనేయులు డాక్టర్ కిరణ్ కుమార్ డాక్టర్ . హెప్సిబా జేకబ్ విజయ్ కుమార్ ఆల్ రౌండర్ గంగాధర్ తదితరులు లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# సదాశివ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నోట్ బుక్స్ పెన్నులు పంపిణీ..

పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి

మందమర్రి పట్టణంలో మేదర్ బస్తి ఎంపీపీ ఎస్ స్కూల్లో పిల్లలకు సదా సేవ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నోట్ బుక్స్ పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సదా సేవ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు. సంగి సంతోష్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని వీరిని మనందరం మంచి మార్గంలో నడిపిస్తూ వాళ్ళ ఎదుగుదలకు తోడ్పడాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తొగరి నరేష్ పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.



printed,published and owned by Kandukuri Parameshwar Rao, printed at Rimsha printers,. H .no 5-16/1, Algunoor,Mandal Thimmapur, Dist Karimnagar (TS) place of Publication H.NO.1-2-31/4/B/1 krishna nagar jagital dist(TS).cell no.99892 88546, Editor K.Parameshwar rao. RNI No.APTEL/2011/38267. kprao1961@gmail.com